క్లుప్తంగా

నియామకం

భూపాలపల్లి రూరల్: తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన జర్నలిస్టు సామల శ్రీనివాస్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరహత్ అలీ, రామ్ నారాయణలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన యూనియన్ సమావేశంలో శ్రీనివాస్ ఎన్నికను ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే రాక

రేగొండ: మండల కేంద్రంలో ఎంపీడీఓ, తహసీల్దార్ నూతన భవన నిర్మాణాల శంకుస్థాపన కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నేడు (బుధవారం) రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఇతర రాష్ట్రాలకు ఎరువులను తరలించొద్దు



కాళేశ్వరం: మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు కావడంతో జిల్లా నుంచి ఎరువులను ఇతర రాష్ట్రాలకు తరలించరాదని మహదేవపూర్ వ్యవసాయశాఖ ఏడీఏ శ్రీపాల్ అన్నారు. మంగళవారం మహదేవపూర్ మండలం కేంద్రంలోని రైతువేదికలో మహదేవపూర్, పలిమెలకు సంబంధించిన ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు స్టాక్ రిజిస్టర్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తు ఉండాలన్నారు. రైతులకు బిల్స్ తప్పకుండా ఇవ్వాలని తెలిపారు. ఎరువులను ఎక్కువ ధరలకు రైతులకు విక్రయించొద్దని తెలిపారు. సీడ్స్ ఫర్టిలైజర్ యాక్ట్ రూల్స్ ప్రకారం షాపులు నిర్వహించాలని, లేనిచో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్, ఏఈఓ ధర్మేందర్, ఫర్టిలైజర్ డీలర్స్ ప్రెసిడెంట్ అశోక్, జగదీశ్వర్, వెంకటరెడ్డి, సంపత్, రెండు మండలాల డీలర్లు ఉన్నారు.

పాము కాటుతో యువ రైతు మృతి

రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండలంలోని చెంచుపల్లిలో ఓ యువ రైతు పాము కాటుతో సోమవారం రాత్రి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. చెంచుపల్లి గ్రామంలోని యాదగిరి దుర్గారావు (29) సోమవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లాడు. పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చాడు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే నోటి నుంచి నురుసు కక్కుతూ పడిపోయాడు. కుటుంబ సభ్యులు పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

రేగొండ తహసీల్దార్ కార్యాలయంలో..



టేకుమట్ల: తహసీల్దార్ కార్యాలయంలో..



కాటారం: జెండా ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్



ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా రాష్ట్రానికి స్వాతంత్య్రం వచ్చిందన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



రేగొండ: జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాంప్రసాద్‌రావు



టేకుమట్ల: ఎంపీడీఓ కార్యాలయంలో..



మహాముత్తారం తహసీల్దార్ కార్యాలయంలో..



మల్హర్: జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ రవికుమార్



మొగుళ్లపల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సునీత



చిట్యాల: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ



కాళేశ్వరం: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు



మొగుళ్లపల్లి: పీహెచ్‌సీలో జెండా ఎగురవేస్తున్న డాక్టర్ నాగరాణి



టేకుమట్ల: పోలీస్‌స్టేషన్‌లో..



చిట్యాల: పోలీస్‌స్టేషన్‌లో ఎగురవేస్తున్న సీఐ మల్లేశ్

వడ్డీ వ్యాపారికి అండగా అధికారి?

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో వడ్డీవ్యాపారుల హల్‌చల్ చేస్తున్నారు. ఓ సంస్థల్లో పనిచేసే భార్యభర్తలు కాళేశ్వరం దేవస్థానంలో తాత్కాలికంగా విధులు నిర్వర్తించే అర్చకుడికి గత నాలుగేళ్ల కిందట రూ.2లక్షల మేర డబ్బులు 5 రూపాయల వడ్డీకి అప్పు ఇచ్చారు. దీంతో ఇచ్చిన అప్పు డబుల్ అయింది. అర్చకుడు డబ్బులు కట్టలేని పరిస్థితి నెలకొంది. అప్పుఇచ్చిన వ్యక్తులు సంబంధిత దేవస్థానం కార్యాలయంలో అధికారికి తెలుపుగా, ఆయన ఆ అర్చకుడిని పిలిచి నిలదీసినట్లు తెలిసింది. అప్పులు ఇచ్చేవారిని ఆ అధికారి అండగా ఉండి ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బయటికి వస్తే తమకు మంచిదికాదని లోలోపల పంచాయతీలు చేస్తున్నట్లు సమాచారం. ఇవే కాకుండా గ్రామంలో ఇతర వ్యాపారులు సైతం వడ్డీలకు 5నుంచి 10రూపాయల వడ్డీలకు అప్పులు ఇచ్చి సామాన్యులను దోచుకుంటు అందికాడికి స్వాహా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కుటుంబ సభ్యులకు మహిళను అప్పగింత



మహిళను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

మొగుళ్లపల్లి: మతిస్థిమితం లేని మహిళను ఎస్సై అశోక్ మంగళవారం ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. వినాయక నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా సోమవారం వేములపల్లి గ్రామంలో మతి స్థిమితం లేక రోడ్డుపై తిరుగుతుండగా ఆమెను చూసిన స్థానికుడు విజయ్ అక్కడే డ్యూటీ చేస్తున్న కానిస్టేబుల్ సారంగపాణికి సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్సై అశోక్ దర్యాప్తు చేసి ఆమె వివరాలు తెలుసుకోని ఆమె కోడుకు రవికి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తమ తల్లి వరక్క మతిస్థిమితం సరిగా లేక ఈ నెల 13 నుంచి కనిపించడం లేదని అన్నారు.

పోలీసులుగా వైన్‌షాపు నిర్వాహకులు

రేగొండ: రేగొండ, కొత్తపల్లిగోరి మండల కేంద్రాల్లో వైన్‌షాపుల్లో పని చేస్తున్న సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ ఎక్సైజ్, సివిల్ పోలీసుల అవతారం ఎత్తి మద్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. గత ఏడాది రేగొండ మండలంలో మూడు వైన్ షాపులకు, కొత్తపల్లిగోరిలో ఒక షాపునకు అనుమతి లభించింది. కాగా వారు సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్ షాపులకు ప్రత్యేక స్టిక్కర్లను అట్టించి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో ప్రత్యేక స్టిక్కర్లు అంటించిన మద్యాన్ని విక్రయించేలా వైన్ షాపులు ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక బృందం ప్రతీ రోజు పర్యటిస్తూ అన్ని బెల్ట్ షాపుల్లో తనిఖీలు చేపడుతున్నారు. వైన్ షాపు వారు అంటించిన ప్రత్యేక స్టిక్కరు లేని మద్యాన్ని స్వాధీన పరుచుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం పరకాల నుంచి బీర్లను మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఆటోలో తీసుకెళ్తుండగా వైన్స్ నిర్వాహకుల ప్రత్యేక సిబ్బంది చెన్నాపూర్ శివారు వద్ద స్వాధీనం చేసుకున్నారు. గతంలోను నారాయణపురం గ్రామానికి చెందిన వ్యక్తులు



మద్యం స్వాధీనం చేసుకున్న వైన్స్ ప్రత్యేక సిబ్బంది

రేగొండలో బీర్లు లభించకపోవడంతో వేరే ప్రాంతం నుంచి తీసుకువస్తున్న క్రమంలో వారి వద్ద నుంచి మద్యం స్వాధీనం చేసుకున్నారు. అలాగే కనిపర్తి గ్రామంలో ఓ బెల్ట్ షాపులో వైన్ షాపు సిబ్బంది తనిఖీలు చేపట్టి స్టిక్కరింగ్ లేకపోవడంతో మద్యాన్ని స్వాధీనపరుచుకున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ పోలీసులు ఏమీ తెలియనట్లు వ్యవహరించడంపై మండలంలో చర్చ కొనసాగుతుంది.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కాటారం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలువురు అధికారులు అన్నారు. మండలంలోని పంచాయతీల్లో మంగళవారం స్వచ్ఛతా హీ కార్యక్రమం నిర్వహించారు. కాటారం హైస్కూల్ ఆవరణలో అధికారులు, విద్యార్థులు కలిసి మానవహారం ఏర్పాటు చేశారు. చింతకాలనీలో గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి షగీర్‌ఖాన్, మాజీ ఎంపీటీసీ కోసరి భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకధికారి సునీత, తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ మహబూబ్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, టెక్నికల్ అసిస్టెంట్ తిప్పారపు రాము, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, నాయకులు దండ వెంకటేశ్వరరెడ్డి, ఎర్రబెల్లి పున్నం చందర్, తక్కళ్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలో సిబ్బందితో స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా అధికారులు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.



కాటారంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా మానవహారం



మొగుళ్లపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



కాళేశ్వరం: మొక్క నాటుతున్న అధికారులు

తెలంగాణ విమోచన వేడుకలు



కాటారం: జెండా ఎగురవేస్తున్న నాయకులు



రేగొండలో..



కొత్తపల్లిగోరిలో..

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నుంచి స్వాతంత్య్రాన్ని అందించిన సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గత ప్రభుత్వం రజకారులకు అనుకూలమైన పరిపాలన కొనసాగించిందని అన్నారు. అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించకపోవడం కూడా రజాకారులను సమర్థిస్తూ రాజకీయ లబ్ధి కోసం పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.

- సాక్షి నెట్‌వర్క్



చిట్యాలలో..

పోషకాహారంపై అవగాహన



ప్రతిజ్ఞ చేస్తున్న గర్భిణులు, బాలింతలు, చిన్నారులు

కాటారం(మహాముత్తారం): పోషణ మాసంలో భాగంగా మహాముత్తారం మండలంలోని గొల్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషకాహారంపై గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవగాహన కల్పించారు. పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాలు తయారు చేసి ప్రదర్శించి ప్రతిజ్ఞ చేశారు. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పుదినుసుల్లో అనేక పోషకాలు ఉంటా యని గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు వాటిని తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు హ్యాండ్‌వాష్ ప్రాముఖ్యత గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరిత, ఆయా, బాలింతలు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు



మొగుళ్లపల్లి: కేక్ కట్ చేస్తున్న నాయకులు..



చిట్యాల: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. భారత దేశ ఖ్యాతిని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలపడానికి నిరంతరం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి మోదీ అని కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్



కాటారంలో..

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న నాయకులు



నివాళులర్పిస్తున్న మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్

చిట్యాల: మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన రాజసమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మంగళవారం పరామర్శించి ఓదార్చారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, నాయకులు శశి కుమార్, రఘు, శ్రీకాంత్ ఉన్నారు.

మండల కేంద్రానికి చెందిన సీఐ తూటిచర్ల స్వామి తండ్రి నర్సయ్య(75) అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మంగళవారం మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, స్నేహితులు, గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నర్సయ్య మృతదేహం వద్ద నివాళులర్పించారు. అల్లం రవీందర్, పిట్ట సురేష్, కట్కూరి నరేందర్, చిలుకల రాయకోంరు, రవీందర్, రాజమౌళి, లక్ష్మన్‌గౌడ్, స్నేహితులు గుర్రపు తిరుపతి గౌడ్, గంగాధరి రాజు, కల్వచర్ల నరేంద్రాచారి, బుర్ర తిరుపతి ఉన్నారు.

బతుకు బాటలో చేపల వేట



పట్టిన చేపలను చూపిస్తున్న మత్స్యకారుడు

టేకుమట్ల: మండలంలోని మత్స్యకారులు చలివాగుపై ఆధారపడి నిత్యం చేపల వేటను కొనసాగిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. గత ఏడాది టేకుమట్ల–రాఘవరెడ్డిపేట చలివాగు వంతెన వద్ద కొంత భాగం వరద ఉధృతికి భారీగా కోతకు గురై ఇసుక లేకపోవడంతో సుమారు 20మీటర్ల లోతు, 100మీటర్ల విస్తీర్ణంతో చిన్నపాటి చెరువులా మారింది. దీంతో అక్కడి నీటిలోని చేపలను థర్మకోల్ షీట్లకు పడవలుగా మార్చుకుని వాటిపై ప్రయాణిస్తూ మత్స్యకారులు నిత్యం పట్టుకుంటున్నారు. కిలో నుంచి 10కిలోల బరువు గల చేపలు పడడంతో ప్రజలు వంతెన వద్దకు చేరుకుని చేపలను కొనుగోలు చేసుకుంటున్నారు.

అవగాహనతోనే వ్యాధుల నివారణ

కాటారం: అవగాహనతోనే వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేశ్ అన్నారు. మండలంలోని మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్వచనం, వ్యాధుల సంక్రమణ, వ్యాప్తి నివారణ మార్గాలు, వివక్ష నిర్మూలన చట్టం వివరణ, ఏఆర్‌టీ మందుల తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎయిడ్స్‌పై ఉపన్యాస పోటీలో విజేతగా నిలిచిన కావ్యకు బహుమతిని అందజేశారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేశ్, సీహెచ్ఓ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్ఎం కుమ్మరి రజిత, ఆశ కార్యకర్త లక్ష్మి, ప్రిన్సిపాల్ శారద పాల్గొన్నారు.